క్లుప్తంగా

నేడు జల్‌పల్లికి మంత్రి సబిత

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలో బుధవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారని కమిషనర్ వసంత తెలిపారు. పహాడీషరీఫ్‌లోని ప్రీమియర్ ఫంక్షన్‌హాల్ దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలు పంపిణీ చేయనున్నారన్నారు. దీంతో పాటు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్‌లు, కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు.

భక్తుల ఇలవేల్పు ఎల్లమ్మ

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ భక్తులకు ఇలవేల్పుగా మారింది. అమ్మవారికి ఇష్టమైన రోజు మంగళవారం కావడం చేత భక్తులు ఉదయం నుండే ఆలయంలో క్యూలో ఉండి, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు, కానుకలు చెల్లించుకున్నారు. బోనలు తీసి నైవేద్యం సమర్పించారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాగణంలో శ్రీ సామూహిక శ్రీ సత్యానారాయణ వ్రతాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక


పార్టీలో చేరిన వారితో కాంగ్రెస్ నాయకులు

కందుకూరు: మండలంలోని రాచులూరుకు చెందిన వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు జాపాల కృష్ణయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణనాయక్, జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ జంగారెడ్డి, పీసీసీ నాయకుడు మల్లేశ్ ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాత సమక్షంలో పలువురు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆమె కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయభేరి సభ ద్వారా కాంగ్రెస్ నేత సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున పార్టీలోకి చేరుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణ, సయ్యద్ అజీజ్, శ్రీకాంత్‌రెడ్డి, ఫకీర్ కృష్ణ, పాండురంగారెడ్డి, ప్రశాంత్, అంజయ్య, శ్రీనివాస్, లింగయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ సభకు వెళ్లిన యువకుడు అదృశ్యం

పహాడీషరీఫ్: కాంగ్రెస్ పార్టీ మీటింగ్‌కు వచ్చిన యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం కొమ్ముబండి తండాకు చెందిన మాడోతు రవీందర్ (30) ఈ నెల 17న తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ మీటింగ్‌కు 25 మందితో కలిసి వచ్చాడు. మీటింగ్ అనంతరం కనిపించకుండా పోయాడు. అతని చిన్నాన్న శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు 87126 62367 నంబర్‌లో సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

ఎంసీఆర్ కాలనీ కమాన్ ప్రారంభం

బడంగ్‌పేట్: బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని 30వ డివిజన్‌లో ఎంసీఆర్ కాలనీ కమాన్‌ను స్థానిక కార్పొరేటర్ స్వప్న ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు కాలనీవాసులు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంసీఆర్ కాలనీ అధ్యక్షుడు సురేశ్, ప్రధాన కార్యదర్శి ఆకాష్, కోశాధికారి సన్ని, ఉపాధ్యక్షుడు వెంకటరమణ, కాలనీవాసులు శ్రీకాంత్, వివేక్, వెంకట్, రాములు, రామారావు, జలాల్‌బాబు, నర్సింహ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

పీసీసీ కార్యదర్శి జానకీరామ్

తుక్కుగూడ: కాంగ్రెస్ విజయభేరి సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పీసీసీ జానకీరామ్ కృతజ్ఞతులు తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంచనాలకు మించి బహిరంగ సభకు ప్రజలు హాజరయ్యారని తెలిపారు. అధిష్ఠానం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజల్లో తమ పార్టీ పట్ల మరింత ఆదరణ, అభిమానం లభిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సమావేశంలో ఆపార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జంపన్న తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో బీజేపీ జెండా ఎగురవేస్తాం

పార్టీ సీనియర్ నేత ఆచారి

తలకొండపల్లి: కల్వకుర్తి నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేస్తామని బీజేపీ సీనియర్ నేత తల్లోజు ఆచారీ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం బీజేపీ మండలాధ్యక్షుడు రవిగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆచారీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని తెలిపారు. ఒకే పార్టీలో ఉండి గత 40 ఏళ్లుగా ప్రజలకు సేవలు చేస్తున్నానని, బీజేపీకి ఓటు వేసి గెలుపించాలని కోరారు. బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు.

భక్తుల కొంగు బంగారం బాలాపూర్ గణనాథుడు

తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశ విదేశాల్లో ప్రాచుర్యం పొందిన బాలాపూర్ గణనాథుడు, అతని చేతిలోని లడ్డూకు ఉన్న ప్రాధాన్యత తెలిసిందే. కాగా గత ఐదు సంవత్సరాలుగా బాలాపూర్ గణనాథునికి విగ్రహదాతగా పీపీ రెడ్డి ట్రస్ట్ చైర్మన్, పన్నాల పర్వతాలురెడ్డి వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది రూ.2.30 లక్షలు బాలాపూర్ విగ్రహం కోసం నిర్వాహకులకు పర్వాతాలురెడ్డి చెక్‌ను అందజేశారు. కార్యక్రమంలో బాలాపూర్ గణేశ్‌ఉత్సవ సమితి అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, పన్నాల వంశీరెడ్డి, కిరణ్‌రెడ్డి, నిర్వాహకులు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, బాల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులున్నారు.


మన్నాన్‌పల్లి గ్రామంలో..


బాలాపూర్ గణనాథునికి పూజలు చేస్తున్న మేయర్ పారిజాత


శ్రీనగర్ గార్డెనియా గ్రోవ్ విల్లాస్ రాంకీ డిస్కవరి సిటీలో..


కందుకూరు చౌరస్తాలో పూజలందుకుంటున్న బొజ్జ గణపయ్య

బీజేపీని చిత్తుగా ఓడిస్తాం

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బాబు


దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మహేశ్వరం: ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బాబు మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీల వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటి వరకు హామీని నేరవేర్చలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని దేశవ్యాప్తంగా చిత్తుగా ఓడించి తీరుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు రవి మాదిగ, ఎర్ర కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శేఖర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి అర్జున్ మాదిగ పలువురు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు స్థానికులకే ఇవ్వాలి


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మీర్‌పేట: డబుల్ బెడ్‌రూం ఇళ్లు స్థానికులకే కేటాయించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మీర్‌పేట కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు పెండ్యాల నర్సింహ, ఫ్లోర్‌లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో మీర్‌పేట కమిషనర్ వాణికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ స్థానికంగా నిర్మించిన డబుల్ ఇళ్లను స్థానికులకు కేటాయించాలే, స్థానికేతరులకు ఇవ్వాలన్నారు. ఇటీవల మంఖాల్‌లో ఇతర ప్రాంతాల వారికి కేటాయించి అన్యాయం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, నాయకులు సోమేశ్వర్, మధు, రాజశేఖర్‌రెడ్డి, అనితా నాయక్, కార్పొరేటర్లు భిక్షపతిచారి, భీంరాజ్, హరినాథ్‌రెడ్డి, సూల ప్రభాకర్‌రెడ్డి, గడ్డం జగన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ పారిజాత తదితరులు

కందుకూరు: అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పీసీసీ ప్రధానకార్యదర్శి, బడంగ్‌పేట మేయర్ పారిజాత, జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ జంగారెడ్డి డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట కందుకూరు, మహేశ్వరం, శంషాబాద్ మండలాలకు చెందిన అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. వీరికి కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. అనంతరం వీరు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు నెలకు రూ.26 వేల వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. వారికి అండగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు రాంచందర్, మండల కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్.కృష్ణనాయక్, పీసీసీ నాయకుడు మల్లేశ్, నాయకులు సత్యనారాయణ, సుదర్శన్‌రెడ్డి, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, సయ్యద్ అజీజ్, ప్రశాంత్, వి.నారాయణ, వి.బాబు, పి.కృష్ణ, యుగంధర్ తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

చట్ట సభల్లో రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య


కొప్పు సుకన్య

యాచారం: చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయమని, మహిళలంతా ప్రధాని నరేంద్రమోదీకి రుణపడి ఉంటారని యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో మంగళవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అనేక రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఇతర పార్టీలు ఓట్ల కోసం మహిళలను మాయమాటలతో మోసం చేస్తున్నారని ఆరోపించారు.

కృష్ణా జలాల కలశాల పంపిణీ


ఆమనగల్లులో కృష్ణాజలాల కలశాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ అనిత

ఆమనగల్లు: ఆమనగల్లు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు కృష్ణా జలాల కలశాలను మంగళవారం ఆమనగల్లు ఎంపీపీ అనిత పంపిణీ చేశారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించిన అనంతరం కృష్ణజలాల కలశాలను మండలాలకు అందజేశారు. ఆమనగల్లు మండలానికి 8 జలాల కలశాలను ఇవ్వగా ఎంపీపీ అనిత వాటిని గ్రామ కార్యదర్శులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, ఎంపీడీఓ ఫారుక్‌హుస్సేన్, ఎంపీఓ శ్రీలత, సర్పంచ్‌లు లక్ష్మణ్, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గోలి శ్రీనివాస్‌రెడ్డికి సత్కారం

ఆమనగల్లు: రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన గోలి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం ఆమనగల్లు బీఆర్ఎస్ నాయకుడు రామకృష్ణ, చెన్నంపల్లి సర్పంచ్ శ్రీనయ్యలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాశ్, తిరుపతయ్య, గోరటి శ్రీనివాస్, శివకుమార్, నాగులునాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన గోలి

ఆమనగల్లు: మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాశ్‌లను సోమవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ సర్పంచ్ శ్రీనివాస్, ఆమనగల్లు మార్కెట్ డైరెక్టర్ సుభాశ్, నాయకులు నాగులునాయక్, నూకం వెంకటయ్య, శివకుమార్, చింటు తదితరులు పాల్గొన్నారు.


నిరంజన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

ఉచిత వైద్య శిబిరం

తలకొండపల్లి: గ్రామీణా ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ కుమార్ అన్నారు. నిరుపేదలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంగళవారం మండల పరిధిలోని చంద్రధనలో ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ సభ్యులు కొత్త శంకరయ్య జ్ఞాపకార్థం మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సకాలంలో మందులు వాడి ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమార్, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, పీఆర్‌టీ పాషా, చెన్నకేశవరెడ్డి, అంజయ్యగుప్తా, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం: ఎంపీ రంజిత్‌రెడ్డి

మహేశ్వరం: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పని చేస్తానని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, మన్నాన్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు రంజిత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ యువతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి గౌరవమైన పదవులను కట్టబెడుతుందన్నారు. సీఎం కేసీఆర్, యూత్ ఐకాన్ ఐటీ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహేశ్వరంలో మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి సబితారెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సామ జాన్‌రెడ్డి, మురళిధర్ రెడ్డి, మల్లారెడ్డి, పర్వతాలు యాదవ్, నరేశ్, రఘుపతి,కుమార్, కిరణ్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.


రంజిత్‌రెడ్డి జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

రంజిత్‌రెడ్డికి శుభాకాంక్షలు


ఎంపీ రంజిత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం నగరంలోని ఆయన నివాసంలో మహేశ్వరం బీఆర్ఎస్ నాయకులు కలిసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కరుణాకర్‌రెడ్డి, లక్ష్మినర్సింహారెడ్డి పలువురు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.5 లక్షల విరాళం


ఎస్‌ఐ బాల్‌రాంకు 5 లక్షల చెక్కు అందిస్తున్న చైర్మన్

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు మున్సిపాలిటీ పాలకవర్గం రూ.5 లక్షల విరాళం అందించింది. ఆమగనల్లు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్ రూ.5 లక్షల చెక్కును ఆమనగల్లు ఎస్‌ఐ బాల్‌రాంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిలర్‌లు లక్ష్మణ్, కృష్ణనాయక్, కృష్ణయాదవ్, విజయ్‌కృష్ణ, నాయకులు శ్రీకాంత్‌సింగ్, శ్రీశైలం యాదవ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆశవర్కర్లు నిరవధిక సమ్మె


సుధీర్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, ఆశవర్కర్లు

కడ్తాల్: ఈనెల 25వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆశవర్కర్లు నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు సీఐటీయూ జిల్లా సభ్యులు కురుమయ్య తెలిపారు. మైసిగండి పీహెచ్‌సీ మెడికల్ అధికారి సుధీర్‌బాబుకు ఆశావర్కర్లు, సీఐటీయూ నాయకులు మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా కురుమయ్య మాట్లాడుతూ ఆశవర్కర్ల పారితోషికం రూ.18 వేలకు పెంచాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాదబీమా రూ.5లక్షలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అన్నింటిని వర్తింపజేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆశవర్కర్లు ఉన్నారు.

మాపై కరుణ చూపండి

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలిపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 79వ రోజుకు చేరుకున్నాయి. 79 రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం కనికరించడం లేదని జేఏసీ నాయకులు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మా సమస్యను పరిష్కరించడానికి ఏలాంటి చర్య తీసుకోలేదని విమర్శించారు. ప్రజాశ్రేయస్సు దృష్ట్యా గట్టుఇప్పలపల్లిని మండలముగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. కార్యక్రమంలో దామోదర్, రేణురెడ్డి, చంద్రయ్య, చెన్నయ్య, లక్ష్మణరావు, శివయ్య, ఆంజనేయులు, జంగయ్య, వెంకటయ్య, పవన్, యాదయ్య, కృష్ణయ్య, దైవనందం, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కండి


సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

కడ్తాల్: పల్లెల అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని ఎక్వాయిపల్లి గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి నిధులు రూ.5లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి జెడ్పీటీసీ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ సుగుణ, ఉప సర్పంచ్ ముత్యాలు, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, వార్డు సభ్యులు చంద్రయ్య, బాలమణి, సత్తయ్య, యాదయ్య, వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ. లక్ష విరాళం

తలకొండపల్లి: శిథిలమైన ఆలయాల మరమ్మతులతో పాటు నూతన ఆలయాల నిర్మాణం కోసం సాయంగా ఉంటానని ప్రముఖ రియల్టర్ పాండురంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని చుక్కాపూర్ ఎస్సీ కాలనీలో అసంపూర్తిగా ఉన్న ఎల్లమ్మ ఆలయ నిర్మాణ కోసం ఆర్థిక సహాయం అందజేయాలని, ఆలయ నిర్వాహకులు పాండురంగారెడ్డిని కోరారు. తక్షణమే స్పందించిన ఆయన.. తమ తల్లిదండ్రులు భారతమ్మ, మాదవరెడ్డిల జ్ఞాపకార్థం ఆలయ పునర్నిర్మాణం కోసం సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మంగళవారం పాండురంగారెడ్డి ఆలయ నిర్వాహకులకు రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆలయంలో వినాయకుడికి పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కిష్టమ్మ, మాజీ ఎంపీటీసీ యాదయ్య, రంగారెడ్డి, వీరేశలింగం, మధుసూదన్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, రాజలింగం, రామచంద్రయ్య, మల్లేశ్, కృష్ణయ్య, వీరేశ్, గోపాల్, రాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేతలు అభివృద్ధి నిరోధకులు


ఆమనగల్లులో మాట్లాడుతున్న జైపాల్‌యాదవ్

- వచ్చే ఎన్నికల్లో కాషాయ పార్టీకి బుద్ధి చెప్పాలి
- బీఆర్ఎస్‌లో చేరిన 200 మంది కార్యకర్తలు
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణ అభివృద్ధికి బీజేపీ నేతలు నిరోదకులుగా మారారని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆరోపించారు. అభివృద్ధికి అడ్డు తగులుతున్న కాషాయ నేతలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, ఈ సారి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరాలన్నారు. మంగళవారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్ ఆధ్వర్యంలో 6వ వార్డులో వివిధ పార్టీలకు చెందిన 200 మంది జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గులాబీ కుటుంబంలో చేరిన వారికి అండగా ఉంటామని చెప్పారు. ఆమనగల్లు పట్టణంలో గత కొన్నేళ్లుగా అభివృద్ధి కుంటుపడిందని, అభివృద్ధికి అడ్డు తగులుతున్న వారేవరో ప్రజలందరికి తెలుసని ఆయన అన్నారు. విద్యార్థుల కోసం కళాశాల భవనం నిర్మిస్తుంటే బీజేపీ నేతలు అడ్డు తగిలారని ఆయన ఆరోపించారు. మున్సిపాలిటీలో బీజేపీ పాలకవర్గం సహకరించకపోయినా ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన వివరించారు. 1.50 కోట్లతో గ్రంథాలయ భవనం, 4.50 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆమనగల్లుకు పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాల మంజూరు చేయించామని ఆయన చెప్పారు. రూ.17.50 కోట్లతో వారం రోజులలో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు జెడ్పీటీసీ అనురాధ, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ నారాయణ, మున్సిపాలిటీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్‌గౌడ్, మైనార్టీ నాయకుడు సయ్యద్ ఖలీల్, యూత్ ప్రెసిడెంట్ వెంకటేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కమటం రాధమ్మ, బీఆర్ఎస్ నాయకులు తల్లోజు రామకృష్ణ, సాయిలు, మల్లేశ్, పూసల సత్యం, భాస్కర్, గణేశ్ పాల్గొన్నారు.

మహిళా బిల్లు ఆమోదించాలి

తలకొండపల్లి: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలుపాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ బిల్లు చట్టసభల్లోనూ ఆమోదం పొందితే రాజకీయంగా మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. దీంతో మహిళా రక్షణ, విద్య, వైద్యం లాంటి అంశాల్లో విలువైన చర్చలకు ఆస్కారం ఉందన్నారు.